తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 08
గురువారం
29 ఆగస్ట్ 2024

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో కొనసాగాలి

### సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి

**శేరిలింగంపల్లి, ఆగస్టు 28 (జనంసాక్షి) :** వినాయక చవితి పర్వదినం, గణేష్ నవరాత్రి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతాయని, ప్రజలంతా ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను జరుపుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి తెలిపారు. ఈ మేరకు గణేష్ నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల అవగాహన కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఉన్నత స్థాయి అధికారుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు, రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ అవినాష్ మహంతి మాట్లాడుతూ ఈ ఏడాది గణేష్ నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 7న ప్రారంభమై 17వ తేదీన ముగియనున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఏడూ ఎంతో వైభవంగా జరుగుతాయని, ప్రభుత్వం, భాగస్వామ్య యంత్రాంగాలు సైతం ఈ ఉత్సవాలను అందరికీ అనుకూలమైన పరిస్థితులను కల్పిస్తూ శాంతియుత వాతావరణంలో నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేయబోయే వినాయక మండపాలకు సంబంధించిన సమాచారాన్ని తప్పకుండా సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలో తెలియజేస్తూ అనుమతులను తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పూజారి కార్యక్రమాలలో భాగంగా మహిళల భద్రతకు ప్రాధాన్యతను కల్పిస్తూ ఆయా మండపాల నిర్వాహకులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవడం మంచిదన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎవరైనా తప్పుడు ప్రచారాన్ని, రూమర్లను సోషల్ మీడియా ద్వారా వ్యాప్తిచేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నంచేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గణేష్ మండపాలవద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకొని ప్రత్యేక నిఘాను పెంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలకు పూనుకోవాలని, ఇందుకోసం నిర్వాహకులు సంబంధిత పోలీసుల సహకారం తీసుకోవాలని సిపి అవినాష్ మహంతి సూచించారు.





మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఏటా భాగ్యనగరానికి ప్రత్యేక శోభను అందిస్తాయని, అంతే ఘనంగా, సఫరుద్భావ వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు నిర్వహించుకోవాలని సూచించారు. గణేష్ మండపాలకు ముందస్తు అనుమతిని పొందడంతో పాటు విద్యుత్తు, పోలీస్ ప్రొటెక్షన్, క్రేన్లు, సిసి టివిల ఏర్పాటు తదితర కీలకమైన అంశాలపట్ల జవాబుదారీతనంతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. గణేష్ మండపాల వద్దకానీ, ఆయా ప్రధాన కూడళ్ల వద్దగానీ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, ఇందుకోసం జిహెచ్ఎంసి, ఫైరింగ్, విద్యుత్, రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్ తదితర సంబంధిత అన్ని ప్రభుత్వ యంత్రాంగాలను సమన్వయం చేసుకొని నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ వివాదాలకు చెందిన అధికారులు ఒకరికొకరు పూర్తి సమన్వయంతో, సహకారంతో గణేష్ నవరాత్రులను కొనసాగించాలని, ఎక్కడా ప్రజలు, ప్రత్యేకించి మహిళలు అసౌకర్యానికి, అభద్రతా భావానికి లోను కాకుండా ప్రభుత్వ అధికారులు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 24 గంటల నిరంతర విద్యుత్ ప్రచారానికి ట్రాన్స్కో విభాగం అధికారులు మరింత బాధ్యతగా పనిచేయాల్సి ఉంటుందని, ఎలాంటి అలసత్వాన్ని సహించబోమని ఆమె తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు బారికేడ్లు తప్పకుండా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఇంచార్జ్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద తప్పకుండా క్లీన్ అండ్ గ్రీన్ ఉండేలా చూసుకోవాలని, జిహెచ్ఎంసి అధికారులు ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల ఔన్నత్యాన్ని మరింత ఇనుమడింప చేసేలా ప్రతి విభాగం అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వాలంటరీ సభ్యులు సహకరించాలని, భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి ఈ విషయంలో అందరికంటే ముందుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, అడిషనల్ డిసిపి లు, ఏసీబీ స్థాయి అధికారులు, వివిధ ప్రభుత్వ విభాగాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎమ్మెల్యేపై దాడి

**కోడిగుడ్లు, టమాటలతో సీనియర్ నాయకుల దాడి**

**మొయినాబాద్ (జనంసాక్షి) :** చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని షాబాద్ మండలానికి వెళ్లిన స్థానిక ఎమ్మెల్యే కాల యాదయ్యపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు కోడిగుడ్లతో దాడి చేశారు. 10 ఏళ్ల నుండి కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులని, కార్యకర్తలని గుర్తించాలని నినదాలు చేశారు. బిఆర్ఎస్ నుండి వచ్చిన





వారిని వెంట వేసుకొని తిరుగుతున్నారని ఆగ్రహంతో ధర్నా చేసి గో బ్యాక్ ఎమ్మెల్యే,గో బ్యాక్ ఎమ్మెల్యే అంటూ నినాదాలు చేశారు. మాకు న్యాయం చేసే అంత వరకు వినేదిలేదంటూ.. మొండిగా డౌన్ డౌన్ ఎమ్మెల్యే అంటూ పెద్దపెట్టున నినదించారు.

# తెలంగాణలో టిడిపి పార్టీని బలోపేతం చేస్తాం

**సీఎం నారా చంద్రబాబు నాయుడుని కలసిన ఇనుకుల శివరాజ్ వర్మ**



**ఎల్బీనగర్, ఆగస్టు 28(జనంసాక్షి) :** రానున్న రోజుల్లో తెలంగాణలో భారీ ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి టిడిపి పార్టీని బలోపేతం చేస్తామని మల్కాజ్గిరి పార్లమెంట్ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు ఇనుకుల శివరాజ్ వర్మ అన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని హైదరాబాద్లోని ఎన్టీఆర్ భవన్లో మల్కాజ్గిరి పార్లమెంట్ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు ఇనుకుల శివరాజ్ వర్మమర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది . అలానే మల్కాజిగిరి పార్లమెంట్ జిల్లా పరిధిలో, ఎల్బీనగర్ నియోజకవర్గంలో టి.ఎన్.ఎస్.ఎఫ్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చే దాటిలో యువత ముందుండాలని పేర్కొన్నారు అలాగే రాజకీయాల్లో యువతకు మరింత పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తానని తెలియడం జరిగింది, అతి తొందరలో పార్టీ సభ్యత్వం ప్రారంభించి కిందిస్థాయి పార్టీని బలపితం చేస్తాని చెప్పడం జరిగింది.

# క్రమ శిక్షణతోనే విద్యార్థుల భవిష్యత్తుకు పునాధులు

### చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ కులపతి డాక్టర్ సి.హెచ్.వి.పురుషోత్తంరెడ్డి



**మొయినాబాద్ (జనంసాక్షి) :** విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం దిశగా క్రమ శిక్షణతో ముందుకు సాగినప్పుడే బంగారు భవిష్యత్తు ఉంటుందని చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ కులపతి డాక్టర్ సి.హెచ్.వి. పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని హిమాయత్నగర్ సమీపంలో గల చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో ఓరియంటేషన్ డేను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కులపతి పురుషోత్తంరెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించి మాట్లాడుతూ నాణ్యమైన విద్య అభ్యసించడానికి విద్యార్థులలో క్రమ శిక్షణ తోడైతేనే ఉన్నత శిఖరాలకు చేరుతారని పేర్కొన్నారు. భారతీయ, సంస్కృతి సాంప్రదాయాలను మరువకుండా గౌరవించాలని సూచించారు. విద్యార్థులకు కళాశాలలో అందిస్తున్న ఉత్తమ బోధనను క్రమ శిక్షణతో అలవర్చుకున్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ఎంచుకున్న లక్ష్యాన్ని గోల్ చేస్తు ముందుకు సాగినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తెలిపారు. ఉన్నత విద్యలో ప్రస్తుత సమాజంలో పోటీ తత్వం ఎంతో పేరిగిందని ఆయన తెలియజేశారు. విద్యార్థులు పోటీతత్వానికి ధీటుగా ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఇంజనీరింగ్ విద్య నాలుగు సంవత్సరాల పాటు సాగుతుందని ఈ నాలుగు సంవత్సరాలు కష్టం అనకుండా ఇష్టంతో విద్యను అభ్యసిస్తు ఏ రోజుకు ఆరోజు పరిశోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ విక్రమ్రెడ్డి, ఉపకులపతి ప్రొఫెసర్ గుర్రపు దామోదర్, చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి సాత్వికరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య రవీందర్, ఓఎస్డ్ డాక్టర్ వీరవెంకటయ్య, డీన్ ప్రొఫెసర్ జి.శంకర్ంగం, ప్రొఫెసర్ కవిత, ఆర్. కృష్ణఘర్, సైన్స్ ప్రొఫెసర్ సుందర్రామ్, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీటుకై ప్రధాన నాయకులు పోటాపోటీ

### మోమిన్ పేట మండలానికి కేటాయించాలని స్పీకర్ పై ఒత్తిడి

**మోమిన్ పేట ఆగస్టు 28(జనం సాక్షి)** మర్పల్లి మార్కెట్ కమిటీ పరిధిలోని మోమిన్ పేట మర్పల్లి బంటారం మండలాలు ఉన్నాయి మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీటు కోసం మర్పల్లి మండలానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి జంషెడ్పూర్ తాజా మాజీ సర్పంచ్ మహమ్మద్ నూరుద్దీన్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు రవీందర్ సాగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రామేశ్వర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ పోటీ పడుతుండగా మోమిన్ పేట మండలానికి చెందిన మేక వనం పల్లి గ్రామానికి చెందిన వేమారెడ్డి అదే గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నే శంకర్ యాదవ్ దేవరంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి టేకులపల్లి మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి అదే గ్రామానికి చెందిన మన్మోహన్ గౌడ్ మాజీ ఎంపిటిసి భాస్కర్ లు సీనియర్ నాయకులు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి సిరాజుద్దీన్ సుభాష్ గౌడ్ జిల్లా సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి ద్వారా స్పీకర్ దగ్గర పైరవీలు చేస్తున్నారు ఇదే విధంగా బంటారం మండలానికి చెందిన వాహేద్ మియా వడ్డరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టిగా పోటీ పడుతున్నారు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తమ కావాలంటే తమకు కావాలని పోటాపోటీగా పైరవీలు సాధిస్తున్నారు మోమిన్ పేట మండలం నుంచి అధిక రాబడి ఆదాయం ఎక్కువగా వస్తుందని మోమిన్ పేట వాసులకే అవకాశం కల్పించాలని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దగ్గర మొరపెట్టుకుంటున్నారు ఏది ఏమైనా మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎవరికి దక్కుతుందో వేచి చూడాల్సిందే

# క్రమబద్ధీకరణ హామీని నిలబెట్టుకోవాలి

### సమస్య పరిష్కరించాలని వినతి పత్రం

### సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ సింగ్



**వికారాబాద్ అగస్టు 28(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం క్రమబద్ధీకరణ హామీని నిలబెట్టుకోవాలని సమగ్ర శిక్షణ ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ సింగ్ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లాలో ని 20 మండలాల్లో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు అందరు కూడా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శాంతియుత నిరసన కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ కు పూలమాలవేసి ఎన్టీఆర్ చౌరస్తా నుంచి కలెక్టర్ రేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల వారు చాలీచాలని వేతనాలతో ఇటు కుటుంబాన్ని, తల్లితండ్రులను, మరియు కనీసం మా పిల్లలకైనా నాణ్యమైన విద్యను అందించడానికి సమగ్ర శిక్షణలో పనిచేస్తున్నటువంటి ప్రతి ఒక్కరికి కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు కేవలం 20,000 లోపల మాత్రమే ఉంటే మేము సమగ్ర శిక్షల్లో పనిచేస్తున్న అన్ని వింగ్లవారు చిన్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆనాటి పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి 25 రోజుల సమ్మెలో భాగంగా మా ప్రభుత్వం వస్తే లేదా మేము అధికారంలో రాగానే సమగ్ర శిక్షల్లో పనిచేస్తున్నటువంటి అన్ని వింగుల లేదా అన్ని విభాగాల వారి సమస్యలను మా కాంగ్రెస్ ప్రభుత్వం మా సోనియమ్మ గాంధీ మా రాహుల్ గాంధీ మా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టంగా హామీ ఇచ్చారు. అదే హామీ మేరకు బుధవారం న్యాయమైన డిమాండ్ను మేము కూడా అడుగుతున్నాము మీరు ఇచ్చిన మాటనే కదా మమ్మల్ని అందరినీ రెగ్యులరైజ్ చేయండి చాలు . వేతనాలతో మా కుటుంబాన్ని పోషించలేని పరిస్థితుల్లో ఉన్నాము బిక్కుబిక్కుమని కడుపు మార్చుకొని అధికారుల చేతుల్లో వెట్టి చాకిరి చేసుకుంటూ పనిచేస్తున్నాము. కావున తమరు మా యందు దయవుంచి అది అధికారుల చేతుల్లో వెట్టిచాకిరి చేసుకుంటూ చాలీచాలని జీతంతో పని చేస్తున్నాం. ప్రభుత్వం మనది మీరు ఇచ్చిన మాట కాబట్టి ఆ మాట నిలబెట్టుకోమని ఎన్టీఆర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు శాంతి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. కావున ముఖ్యమంత్రి వెంటనే స్పందించి సమగ్ర శిక్షల్లో పనిచేస్తున్నటువంటి అన్ని విభాగాల వారికి క్రమబద్ధీకరణ చేసే విధంగా ఒక మానవీయ కోణంలో ఆలోచన చేసి వారి కుటుంబంలో ఒక వెలుగుని నింపాలని కోరారు. ఎన్నో సంఘాల సమస్యలను తీరుస్తున్నటువంటి మీరు మీ మాట గౌరవంతోనే సమగ్ర శిక్షల్లో పని చేస్తున్న మేము కూడా ఈరోజేకైనా లేదా రేపైనా రెగ్యులరైజేషన్ ఐతమని ఒక దృఢ సంకల్పంతో అధికారుల చేతుల్లో పెట్టి జాతర చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. ఇప్పటికైనా మాయందు దయవుంచి అన్ని విభాగలవారికి రెగ్యులరైజేషన్ చేసి మీరిచ్చిన మాటను నిలబెట్టు కోవాలని విజ్ఞప్తి చేశారు.



## అష్టలక్ష్మి దేవాలయంలో అన్న ప్రసాద శాల ర్యాంపు ప్రారంభోత్సవం

**మహేశ్వరం, ఆగస్టు 28 (జనం సాక్షి) :** అష్టలక్ష్మి దేవాలయంలో అన్నపూర్ణ శాల యందు అన్న ప్రసాద శాల ర్యాంపు ప్రారంభోత్సవం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్య అతిథి కంచి కామకోటి పీఠం ధర్మాధికారి శ్రీమాన్ జై శంకర్ బాలగోపాల్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, అతిధులుగా హాజరయ్యారు. .అష్టలక్ష్మి అక్షయ ట్రస్ట్ మొదటి అంతస్తు ర్యాంపు నిర్మాణం కీర్తిశేషులు గౌరిశెట్టి లీలావతి జ్ఞాపకార్థం ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్ కుటుంబ సభ్యుల చే నిర్మాణం చేయబడినది.ఈ కార్యక్రమంలో ఆర్కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, చైతన్యపురి కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా, దేవాలయ చైర్మన్, అక్షయ ట్రస్ట్ చైర్మన్ సోమా సురేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయాత అంజయ్య, ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్, మేడమ్ సుధాకర్ గుప్తా, బద్దం దామోదర్,వైస్ చైర్మన్ నగమల్ల శ్రవణ్ కుమార్, సెక్రెటరీ దాచేపల్లి శ్రీనివాస్, మాలే అనిల్, కమిటీ సభ్యులు చిలుక ఉపేందర్ రెడ్డి,ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, ఆగష్టు 28 (జనంసాక్షి) :** అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. పర్యటనలో భాగంగా నెరెడ్ మేట్ డివిజన్ పరిధిలోని మని ఎనక్లేవ్, ఓంశ్రీ అపార్ట్మెంట్స్ సభ్యులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళారు. స్పందించిన ఎమ్మెల్యే తనతో పాటు అపార్ట్ మెంట్ సభ్యులను తీసుకెళ్లి డిప్యూటీ కమిషనర్ రాజును కలిశారు. రోడ్ల దుస్థితి, శానిటేషన్, ఎలక్ట్రికల్ ఇతర సమస్యల పై అధికారులతో సమావేశంలో చర్చకు వచ్చిన అంశాల పై అధికారులకు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అధికారులు ప్రజలకు జవాబుదారిగా వ్యవహరించాలని, సమయాన్ని నిర్దేశించుకొని సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రతి నెల అధికారిక సమావేశం ఏర్పాటు చేయాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఇ మహేష్, ఎ డి ఇ ముత్తయ్య, ఎలక్ట్రికల్ వెంకటేష్, హార్టికల్చర్ డి ఇ మహేష్, టౌన్ ప్లానింగ్ అధికారి తుల్జా సింగ్, ఎ ఇ సృజన, నాయకులు ఉపేందర్ రెడ్డి, జీ.కే. రాము యాదవ్, హనుమంత రావు, మధు సుధన్ రెడ్డి, జే.కే సాయి గౌడ్, తదితరులున్నారు

## యువకులు క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలి

### ఇన్స్పెక్టర్ యాదయ్య



**శామీర్ పేట, (జనం సాక్షి ) :** యువకులు క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని తుర్కపల్లి పరిధిలోని జినం వ్యాలీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ యాదయ్య బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శామీర్ పేట మండలం తుర్కపల్లి పరిధిలోని జీనం వ్యాలీ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో యువకులకు వాలీబాల్ క్రీడలను గురువారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి ఆదేశాల మేరకు తుర్కపల్లి పరిధిలోని సెయింట్ మేరీస్ సెంట్రల్ స్కూల్లో యువకులకు వాలీబాల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 10 గంటల లోపు ఆసక్తి ఉన్న వివిధ గ్రామాల యువకులు, క్రీడాకారులు పాల్గొనాలని కోరారు. ప్రజలకు, పోలీసులకు స్నేహపూర్వకంగా, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ఈ క్రీడాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయాలని ఇన్స్పెక్టర్ యాదయ్య కోరారు.

## గోల్డ్ మెడల్ చాంపియయన్ షిప్ గెలుపొందిన సలోమి



**కాప్రా, ఆగష్టు 29 (జనంసాక్షి) :** తెలంగాణా కప్,డ్రాగన్ పిస్ట్ షోటోఖాన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు, సిరి గార్డెన్స్ చక్రిపురంలో డ్రాగన్ పీస్ట్ చైర్మన్ కంటే సత్య శంకర్ అధ్వర్యంలో కరాటే పోటీలు నిర్వహించినారు. ఈ పోటీలకు కురునెల్లి సలోమి అండర్ 17 విభాగం నుండి పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి, మహిళ చాంపియన్ షిప్ గెలుపొందినది. గెలుపొందిన సలోమికి గోల్డ్ మెడల్ ను సర్టిఫికెట్ ను బహుకరిస్తున్న వరల్డ్ గిన్నిస్ బుక్ రికార్డు మాష్టర్ జయంత్ రెడ్డి, ఆర్గనేజర్ సత్య శంకర్, కన్నన్ గౌడ్, మహిళా ట్రోఫీ కప్ ను అందజేస్తున్న మాష్టర్ చందర్, సుమన్ ,ధయకర్, సురేష్,హేమంత్, సంతోష్, సుప్రియ, రమేష్ తెలంగాణా మాస్టర్స్ అభినందనలు తెలియజేశారు.

## ఐదు లక్షల నిధులతో డ్రైనేజీ పనులు

### ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న



**తాండూరు అగస్టు 28(జనంసాక్షి)** 5 లక్షల నిధులతో డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్ ప్రారంభించారు. బుధవారం తాండూర్ పట్టణం 24వ వార్డు కౌన్సిలర్ సాహూ శ్రీలత లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో వార్డులో ని నర్సింలు ఇంటి ఎదురు గా డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్నపరిమల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న మాట్లాడుతూ వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.చైర్ పర్సన్ స్వప్న మరియు కోఆప్షన్ నెంబర్ వెంకట్ రాములు ను శాలువాతో ఘనంగా సన్మానించారు. 24 వార్డులో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించి నందుకుగాను వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిల్ సాహుశ్రీలత లక్ష్మీకాంత్ ,కో ఆప్షన్ మెంబర్ వెంకటరమణ,వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.



# ఆపదలో ఉన్నవారికి శీనన్న అభయహస్తం

- అన్నా అంటే.. ఆదుకునేందుకు ముందుకు..
- సామాన్యుల నుంచి నిరుద్యోగుల దాకా తోడూనీడా..
- సేవకు చిరునామా ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**ఆపదలో ఉన్నవారు తలుపు తడితే చాలు.. నేనున్నానని అండగా ఉంటారాయన. కులమతాలకతీతంగా ఎవ్వరు తన వద్దకొచ్చినా కాదనకుండా చేతనైన సాయం చేయడంలో ముందుంటారు. పేద ప్రజలకు తోడుంటూనే నిరుద్యోగ యువతకు వెన్నుదన్నుగా వివిధ రంగాల్లో ఉపాధి కల్పించేందుకు కృషిచేస్తున్న ఆర్బిఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి నిజజీవితంలో రియల్ హీరో అని చెప్పక తప్పదు.**

**తాండూరు, ఆగస్టు 28 (జనంసాక్షి)**

బుయ్యని శ్రీనివాస్ రెడ్డి సేవా కార్యక్రమాల్లో సామాన్యులకు అండగా ఉంటూనే వ్యాపార రంగంలో నిరుద్యోగులకు ఉపాధి మార్గాలు కల్పిస్తున్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో పేదలకు కావాల్సిన మేరకు సహాయ సహకారాలు చేస్తునాష్త్రురు. ఎవరి కుటుంబంలోనైనా మృతిచెందిన విషయాన్ని తెలుసుకుని వెంటనే వారికి ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారు. స్వయం ఉపాధి కోసం యువత తనను ఆశ్రయిస్తే కావాల్సిన మేరకు చేయూతనిస్తున్నారు. వ్యాపారంలో కావాల్సిన మెళకువలు, సలహాలు సూచలిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నారు.

**రాజకీయ రంగంలోనూ కీలక భూమిక**

రాజకీయ రంగంలో తన సోదరుడు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి కుడిభజంగా మెదులుతున్నారు శ్రీనివాస్‌రెడ్డి. అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా చేరదీస్తున్నారు. కార్యకర్తల మొదలు నాయకులదాకా ఓ తోబుట్టువులా వారిని భావిస్తుంటారు. ఎలాంటి ఇబ్బందులున్నా వెంటనే స్పందిస్తూ.. బాధితులను ఓదార్చడంలో ముందుంటున్నారు. ఇలా కొంతకాలంలోనే కాంగ్రెస్‌లో చెరగని ముద్రవేసుకున్న ఆయన.. అధిష్టానంతోనూ సన్నిహితంగా ఉండటం విశేషం. నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ తలపెడుతున్న ప్రతి కార్యక్రమంలోనూ తనదైన శైలిలో భాగస్వామ్యం కావడం, సదరు కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేయడం బుయ్యని శ్రీనివాస్‌రెడ్డికి మాత్రమే చెల్లుతుంది. తన సోదరుడైన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి గెలుపులోనూ అత్యంత కీలక భూమిక వహించిన ఆయన కృషిని స్థానికుల నుంచి ప్రశంసలు కురిశాయి.

**విస్తరించిన ఆర్‌బిఓఎల్ సేవలు**

రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్ (ఆర్‌బిఓఎల్) ద్వారా చుట్టుపక్కల గ్రామాలకు మినిరాల్ వాటర్ ప్లాంటేషన్ అందించిన బుయ్యని.. ఎంతోమందికి స్వచ్ఛనీరు అందించారు. దేవాలయాల అభివృద్ధి, వివిధ గ్రామ పండుగల కోసం కాదనకుండా తోడుంటున్నారు. విద్యార్థుల కోసం, పాఠశాలల అభివృద్ధి కోసం, వివాహాది శుభకార్యాల కోసం ఏ క్షణాన తనను ఆశ్రయించినా వెంటనే తోచినంత ఆర్థిక సహకారం చేస్తుండటం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేకత. కోవిడ్ సమయంలోనూ తాండూర్, పరిగి నియోజకవర్గాల్లో గ్రామాలకు ఉచితంగా శానిటేషన్ పిచికారి చేయించి ప్రజలకు శానిటైజర్లు అందజేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు కావాల్సిన సదుపాయాలు కూడా అందించి తమ సేవాభావాన్ని చాటుకున్నారు.








# ఆర్ట్ ఎగ్జిబిషన్ 'పాజ్ అండ్ రిఫ్లెక్ట్'

## సెప్టెంబర్ 1 నుంచి 8వ తేదీ వరకు..

**హైదరాబాద్ (జనంసాక్షి) :** కళలకు కాణాచి అయిన హైదరాబాద్ నగరం మరో ప్రత్యేకమైన ఆర్ట్ ఎగ్జిబిషన్ కు వేదిక కానుంది. ఢిల్లీ ఆర్ట్ మాగ్నమ్ ఆధ్వర్యంలో ప్రముఖ ఆర్ట్ క్యూరియేటర్ అన్నపూర్ణ ఈ ఆర్ట్ ఎగ్జిబిషన్ ను నిర్వహించనున్నారు. ఈ ఆర్ట్ ఎగ్జిబిషన్ లో నలుగురు విభిన్న కళాకారులు ధ్రువ్ పటేల్, దుష్యంత్, రఘు, ముఖ్తార్ అహ్మద్‌లు తమ ప్రత్యేకమైన కళాఖండాలను ప్రదర్శించనున్నారు. చిత్రకళా రంగంలో సరికొత్త కోణాన్ని కళా ప్రేమికుల ముందుకు తీసుకువస్తున్నారు. యాంత్రిక జీవనంలో జీవితాన్ని ఎలా ఆనందంగా అనుభవించాలో ప్రత్యేకంగా తమ కళాఖండాల ద్వార ప్రదర్శించనున్నారు. ప్రస్తుత ఉరుకుల, పరుగుల జీవితంలో ఒక నిమిషం ఆగి ఆ క్షణాన్ని ఆస్వాదించడమే మరిచిపోతున్న సందర్భంలో ఈ నలుగురు కళాకారుల విభిన్న ప్రదర్శన ప్రజల సరికొత్త ప్రయాణానికి నాంది పలుకుతుంది అనడంలో అతిశయోక్తి లేదు.






ఆర్టిస్ట్ రఘు తనదైన శైలితో మనకు కొత్త లోకాన్ని పరిచయం చేస్తారు. అందమైన జీవితాన్ని, ఒకరకమైన స్వచ్ఛతను చూపరులకు కళ్లకు కట్టినట్లు చూపిస్తారు. అలాగే ఆర్టిస్ట్ ముఖ్తార్ అహ్మద్ వర్షం, ధూళి కారణంగా పాడుపడ్డ భవనాల ద్వారా తన కథలు తెలియజేస్తారు. ధృవ్ పటేల్ కళ కూడా చాలా ప్రత్యేకమైనది. లంగూర్లు మానవ లక్షణాలను ప్రతిబింబిస్తాయి. వాటిని చూడగానే అందరి ముఖాల్లో చిరునవ్వు కనిపిస్తుంది. అలాగే ఆర్టిస్ట్ దుష్యంత్ ఆర్ట్‌లో ఎప్పుడూ మనకు తెలిసిన వస్తువులే కనిపిస్తాయి. వాటిని పిల్లల ఆటల్లో ఉన్నట్లు జంతువులతో జత చేస్తారు. అతని వాటర్ కలర్స్ వీక్షకులను బాగా ఆకర్షిస్తాయి. ఈ ఆర్టిస్టులు అంతా కలిసి మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని కొత్తగా పరిచయం చేస్తారు. ఈ ప్రదర్శన కేవలం కళ ప్రదర్శన మాత్రమే కాదు, అందరినీ ఒక అడుగు వెనక్కి తీసుకుని, జీవితంలో సాధారణ ఆనందాలను ఆస్వాదించేలా ప్రేరేపిస్తుంది.

**ప్రారంభోత్సవ వివరాలు :** 2024 సెప్టెంబర్ 1న, ఆదివారం ఉదయం 11 గంటలు. వేదిక: స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్, కావూరి హిల్స్, మాదాపూర్, 500033. ప్రదర్శన వివరాలు : సెప్టెంబర్ 1 నుంచి 8వ తేదీ వరకు, ఉదయం 11 నుంచి రాత్రి 8 వరకు. ఈ కార్యక్రమం ద్వారా మీ 'పాజ్ అండ్ రిఫ్లెక్ట్' చూడాలని మేము ఎదురుచూస్తున్నాం. ఇదే మీ అందరికీ మా హృదయపూర్వక ఆహ్వానం.

**రాజేశ్వరి కల్యాణం**
FWC మీడియా సొల్యూషన్స్
www.fridaywall.com





# ఘనంగా మైసిగండి మైసమ్మ తల్లి బోనాలు

**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు**
**కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి**
**పీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్**

**కడ్తాల్ ఆగష్టు28(జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవం సందర్భంగా బుధవారం కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ తల్లికి మహిళలు పెద్ద ఎత్తున ఊరేగింపుగా బోనాలతో పోతురాజుల విన్యాసాలతో శివ సత్తుల పూనకాలతో అమ్మవారికి బోనాన్ని నైవేద్యంగా సమర్పించారు. అంతకముందు బోనాల పండుగను పురస్కరించుకొని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, మైసిగండి మైసమ్మ తల్లి,ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను పూలమాలతో సన్మానించి అమ్మ వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలపై



అమ్మవారి చల్లని చూపు ఎల్లప్పుడూ



ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. కార్యక్రమంలో కడ్తాల్ తహసిల్దార్ ముంతాజ్, సీఐ శివప్రసాద్,ఎస్సై వరప్రసాద్, మాజీ ఎంపీపీ కమ్లిమోతియా నాయక్, మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, శేఖర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్య నాయక్,యాట నరసింహ, బిచ్యా నాయక్,బాల్రాజ్,యాదగిరి గౌడ్ ,శ్రీరాములు, ఆయిల పుల్లయ్య,పాలకుర్ల వెంకటేష్,రజేష్ గౌడ్,గణేష్ గౌడ్,రమేష్ గౌడ్,వెంకటేష్ గౌడ్,ఆంజనేయులు గౌడ్,మాదారం బాలయ్య, శేషయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

**ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**
**తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్**



**తలకొండపల్లి ఆగష్టు28(జనంసాక్షి):** గ్రామ దేవతలను పూజించుకోవడం మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయమని,దేవాలయాలను పునర్నిర్మించుకొని దేవతలను ప్రతిష్టించడం మన కర్తవ్యం అని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో మాల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలలో భాగంగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్,మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో 5లక్షల,తో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలపల్లి శ్రీను జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు



తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,టిపిసిసి రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,సోషల్ మీడియా ఇన్చార్జ్ అజీమ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణ,రమేష్,తుమ్మ నరసింహ, రామ్మోహన్ రెడ్డి, యాదగిరి, ఆంజనేయులు, మల్లేష్ ,పాండు, గిరి, పురుషోత్తం, మహేష్, మైసయ్య, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, తలకొండపల్లి గ్రామవాసులు పాల్గొన్నారు.

# పాఠశాలల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలి



**ప్రధానోపాధ్యాయులు ప్రతి ఒక్కరితో కమ్యూనికేట్ అయి ఉండాలి**
**విద్యార్థుల భోజనం తర్వాతే ప్రధానోపాధ్యాయులు తినాలి**
**హెచ్ఎంలకు సూచించిన ఎంఈఓ వెంకటయ్య గౌడ్**

**పెద్దేముల్ ఆగస్టు28(జనంసాక్షి)** ప్రధానోపాధ్యాయులు పాఠశాలల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈఓ వెంకటయ్య గౌడ్ ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.ప్రతి ప్రధానోపాధ్యాయుడు పాఠశాల నడిపించే నాయకుడని బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కాంట్రవర్షల్ నిర్ణయాలతో పల్చన కావద్దని హితవు పలికారు. కాంప్లెక్స్ హెచ్ఎంలు తమ పరిధిలోని పాఠశాలలను తప్పనిసరిగా సందర్శించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం బిల్లులను ప్రతి నెల 30 తారీఖులోపల విద్యావనరుల కేంద్రంలో అందజేయాలని చెప్పారు. సహచర ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు మెరుగైన బోధనల అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు తమ ఆటిట్యూడ్ మార్చుకోవాలని, అందరితో కమ్యూనికేట్ అయి పాఠశాలను నడిపించుకోవాలని స్పష్టం చేసారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంలు సునీత, అక్క మహాదేవి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గోబ్రానాయక్, నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి, రవికాంత్ రెడ్డి, జ్యోతి, పద్మజ, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ దిగాలంటే మండలం దాటాల్సిందే...

**మర్పల్లి ఆగస్టు 28 (జనం సాక్షి)** మర్పల్లి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఆధార్ కార్డు లేకుండా ఎటువంటి పని జరగడంలేదు. ఇంట్లో నుంచి కాలు బయటపెడితే ఆధార్ తప్పనిసరిగా మారింది. ఇంత ప్రాధాన్యం ఉన్న ఆధార్ సెంటర్లు ప్రతి మండల కేంద్రంలో ఉండాల్సి ఉంది. కానీ మర్పల్లి మండలంలో మాత్రం ఆధార్ సెంటర్ లేకపోవడంతో జనం అవస్థలు పడుతున్నారు. కొత్త ఆధార్ కార్డులతో పాటు ఆధార్ లో ఏవైనా చిన్న మార్పులకైన ఇతర ప్రాంతాలకు వెళ్లకతప్పడంలేదు. పనులను మానుకొని మరి వికారాబాద్, సదాశివ పేట్, సంగారెడ్డి, మోమిన్ పేట్ తదితర ప్రాంతాలకు వెళ్లి ఆధార్ సెంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. కొన్ని చోట్ల టోకెన్లు జారీ చేస్తుండటంతో టోకెన్ తీసుకొని మరుసటి రోజు ఆధార్ లో మార్పుల కోసం వెళుతున్నట్లు జనం చెబుతున్నారు. ఆధార్ కార్డు కు ఫోన్ నెంబర్ లింకు, పేరు మార్పులు చేర్పులు, అడ్రస్ మార్పు ఇలా నిత్యం ఎంతోమంది ఇతర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డు కూడా తప్పనిసరి కావాల్సి ఉంది. ఇతర ప్రాంతాలకు వెళుతున్న వారికి ప్రయాణ ఖర్చు కూడా భారమైతుంది. ఇక్కడ ఆధార్ సెంటర్ ఉంటే రూ.50 లో అయిపోయేది.. వేరే ప్రాంతాలకు వెళుతుండటంతో రూ.250 వరకు ఖర్చు అవుతుంది. ఇలా అటు సమయంలో పాటు ఇటు డబ్బులు కూడా ఎక్కువ ఖర్చు అవుతున్నాయని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మర్పల్లి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని జనం డిమాండ్ చేస్తున్నారు.

# యూత్ నాయకుడి సోదరి పెళ్లి వేడుకల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

**శామీర్ పేట్ (జనంసాక్షి ):**



అలియా బాద్ చౌరస్తాలోగల శుభంగార్డెన్ లో శామీర్ పేట్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు నాగరాజు సోదరి స్వాతి పెళ్లి వేడుకలో కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా నాయకులు వజ్రేష్ యాదవ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి లు పాల్గొని వధూవరులు స్వాతి, దేవేందర్ లను ఆశీర్వదించారు. వారి వెంబడి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మండల అధ్యక్షులు వైయస్ శంకర్ గౌడ్, నాయకులు మహేందర్ యాదవ్, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ముజీబుద్దీన్, సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్,వంగ నర్సింహా రెడ్డి,మహ్మద్ షఫీయోద్దీన్, మహ్మద్ అజ్మత్,ఎమ్ ఆంజనేయులు,చాంద్ పాషా, ఇర్ఫాన్ , తదితరులు పాల్గొన్నారు.

# ఓయో హెూటల్ యజమాని నిర్వాకం

## హెూటల్ గదిలో సీసీ కెమెరాలు అమర్చి హెూటల్‌కి వచ్చిన యువతీ యువకుల వీడియోలు తీసి బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్న హెూటల్ యజమాని అరెస్ట్

**శంషాబాద్, ఆగష్టు 28 (జనంసాక్షి)**

హెూటల్ కి వచ్చిన జంటలను రహస్య గదిలో సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసి జంటల అశ్లీల చిత్రాలు చిత్రీకరించి బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సీత హెూటల్లో రూమ్లు ను అద్దెకు ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒంగోలు ప్రాంతానికి చెందిన గణేష్ గత కొన్ని సంవత్సరాలుగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బెంగళూరు జాతీయ రహదారి పక్కనే ఉన్న భవనాన్ని అద్దెకు తీసుకొని సీత గ్రాండ్ హెూటల్ పేరుతో హెూటల్ లోని రూమ్లను జంటలకు అద్దెకు ఇస్తున్నాడు. యువ జంటలు రూములలో ప్రవర్తిస్తున్న తీరును రహస్య సిసి కెమెరాను అమర్చి అశ్లీల చిత్రాలను చిత్రీకరించి జంటలను బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న సీత హెూటల్ నిర్వాహకుని పోలీసులు అరెస్టు చేశారు.

ఓ జంట ఫిర్యాదు మేరకు మంగళవారం సీత హెూటల్లో తనిఖీలు నిర్వహించి సీసీ కెమెరాలు ధ్వంసం చేసి హెూటల్ ను సీజ్ చేశారు. నిందితుని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. నిందితుడు వద్ద నుండి రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు




చేపట్టిన ఎయిర్పోర్ట్ పోలీసులు.

**హెూటల్లు లాడ్జిలపై స్థానికుల ఆరోపణలు**

శంషాబాద్ లో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పడడంతో. బడా నాయకులు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకున్నా బహుళ అంతస్తులు నిర్మాణాలు చేపట్టారు. బహుళ అంతస్తులు నిర్మాణాలు పలు సంస్థలకు అప్పజెప్పడంతో. వారు అందులో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తు శంషాబాద్ పేరును చెడగొడుతున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీలో వందల సంఖ్యలో లాడ్జిలు హెూటల్ రూమ్లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. వీటిపై పోలీసులు తనిఖీలు నిర్వహించి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన లాడ్జిలను హెూటళ్లను సీజ్ చేయాలని పోలీసులను కోరారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు టైం బెల్ట్ లు అందజేత



**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 28 (జనంసాక్షి) :** ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దాతల సహకారంతో ఉచిత బస్సు పాసుల పంపిణీ మరియు టై, బెల్టుల పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్ అధ్యర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట్ నర్సప్ప హాజరయ్యారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వము అన్ని సౌకర్యాలు అందిస్తుందని అంతేకాకుండా స్వచ్ఛంద సంస్థలు మరియు దాతలు కూడా విద్యార్థులకు ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్నారని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో మంచి ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్ మాట్లాడుతూ పిల్లలకు టై బెల్టులు అందించిన దాత బజారు బిక్షపతి ని అభినందించారు. ఆర్టీసీ సంస్థలో కండక్టర్ గా ఉద్యోగం చేస్తూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల అపేక్షను కలిగి వారికు ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందించటం పట్ల అభినందనలు వ్యక్తం చేశారు. అదేవిధంగా యునైటెడ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారి ఆర్థిక సహకారంతో అందించిన ఉచిత బస్ పాసులు పట్ల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. వారు ఇదే విధమైన స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రభుత్వ పాఠశాలలకు అండదండలుగా ఉండాలని కోరారు.

# పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే మల్లారెడ్డి



**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామం లో శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రప్రతిష్ట కార్యక్రమం మూడు రోజులు నుంచి అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం నిర్వ హించిన పూజలో మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని గూడూరు వెంకటేష్ స్వామి దాతగా ముందుకు వచ్చి విగ్రహాన్ని అందజేశారు. దాతల సహకారంతో నిర్మించుకున్న పెదమ్మ తల్లి ఆలయానికి తన వంతు సహాయం కూడా అదజేస్తానన్నారు. అమ్మ వారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# ఎమ్మెల్సీ కవిత బెయిల్ మంజూరుపై హర్షం

## బీఆర్ఎస్ యాచారం మండల నాయకులు మూడేడ్ల గోవర్ధన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 28 ( జనం సాక్షి ) :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం హర్షణీయమని బీఆర్ఎస్ యాచారం మండల నాయకులు మూడేళ్ల గోవర్ధన్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎమ్మెల్సీ కవితపై అక్రమంగా కేసులు పెట్టారని, రాజకీయ కుట్రతో జైలుకు పంపిన కడిగిన ముత్యంలా బయటకు వచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఐదు నెలలు జైల్లో పెట్టడం బాధాకరమన్నారు. ఐదు నెలలుగా జైల్లో నిర్బంధించి ఒక మహిళ అని కూడా చూడకుండా బీజేపీ చేసిన నీచ రాజకీయానికి మంగళవారం సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చెంప పెట్టులాంటిదని అన్నారు. జాతీయ రాజకీయాల్లో కేసీఆర్ ను ఎదుర్కోలే ఆయన కూతురు కవితను నిర్బంధంలోకి తీసుకొని మానసికంగా, నైతికంగా దెబ్బతీయాలని బీజేపీ కుట్రలకు పాల్పడిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీసేందుకు బీజేపీ, కాంగ్రెస్ కుమ్మకై కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా కేసీఆర్ మార్క్ ను చెరిపేయలేరని పేర్కొన్నారు. కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం ద్వారా న్యాయవ్యవస్థపై ప్రజలకు మరోసారి నమ్మకం కలిగిందన్నారు. ఇప్పటికైనా కక్ష్యపూరిత రాజకీయాలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఆగష్టు 28 (జనం సాక్షి) :** అల్వాల్ డివిజన్ తో పాటు వెంకటాపురం డివిజన్ లలో మౌలిక వసతుల కల్పన చర్యలు తీసుకున్నామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అల్వాల్ సర్కిల్ లోని వెంకటాపురం డివిజన్, అల్వాల్ డివిజన్లలో, దినకర్ నగర్ పరిసర ప్రాంతాలలో మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి బుధవారం పర్యటించారు. ఆయా ప్రాంతాల్లోని కాలనివాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కార్పొరేటర్లు, అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయా కాలనీలలో కబ్జాకు గురైన నాలాల వద్ద తొలగించి డ్రైనేజీ విస్తరణకు ప్రజలు సహకరించాలని సూచించారు. కలనివాసులు ఒకరికి ఒకరు సహకరించుకొని పనులు ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. డ్రైనేజీలు ఇరుకుగా మారి మురుగు నీరు బయటకు వెళ్లడం లేదని అన్నారు. దీంతో వర్షా కాలంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు. చిన్నరాయన చెరువుని సుందరీకరణ చేయాలని, కాలనీలలో మౌలిక వసతులను కల్పించాలని ఎమ్మెల్యేకు కలనిల ప్రజలు వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్, అధికారులు ఏఈ లక్ష్మి , అరుణ్ ఇరిగేషన్ అధికారులు పృథ్వి, మణికంఠ, నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మోసిన్, మల్లేష్ గౌడ్, యాదగిరి గౌడ్, శరన్ గిరి, అనిల్, ప్రేమ్ కుమార్, కాలనీవాసులు సతీష్, రాకేష్, నాగప్ప, విశాల్ దేవ్, ప్రసాద్, కృష్ణమాచారి, సత్యనారాయణ, నవీన్ దేవ్, కుమార్, నరసమ్మ, నందిని పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి చదువు నిమిత్తం చేయుత

**తాండూరు, అగస్టు 28 (జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ ఆఫ్ తాండూర్ అద్వర్యంలో బుధవారం హైదరాబాద్ లో (బిబిఎ) బ్యాచ్ లర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ చదువుతున్న బీద విద్యార్థిని శివాని చదువు నిమిత్తం లాఫ్ టాఫ్ అందజేశారు. ఈ కార్యక్రమానికి దాతలుగా లయన్ మెంబెర్ డాక్టర్ సంపత్, లయన్ మొహ్మద్ బాసిత్ అలీ ఆర్థిక సహాయం అందించినందుకు క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులో విద్య, వైద్యం కోసం లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందు ఉంటుందని అధ్యక్షులు లయన్ రొంపల్లి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు జిల్లా అడిషనల్ సెక్రటరీ సల్లా దామోదర్, జోన్ చైర్మన్ లయన్ బసనప్ప, డాక్టర్ సంపత్ ,కార్యదర్శి గాజుల వీర ప్రసాద్,వినోద్ జైన్, పసారం బసవరాజు గులి శివకుమార్ ఆర్డి సోని, పాల్గొన్నారు.

